RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | సంపుటి: 11 | సంచిక : 448 | ఎడిటర్: చింతల రామకృష్ణ | ఆదివారం, 18 ఆగస్టు, 2024 | పేజీలు: 8 | వెల: రూ.3/-







# దసరా నుండి స్కిల్ యూనివర్సిటీలో కోర్సుల ప్రారంభం

## – సి.ఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్, ఆగస్టు 17 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆలోచనలమేరకు రూపు దిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా పలు రంగాల్లో కోర్సులను దసరా పండగ నుండి ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా దాదాపు 20 కోర్సులను నిర్వహించాలని గుర్తించడం జరిగిందని, వీటిలో దసరా పండగ నుండి ప్రాథమికంగా ఆరు కోర్సులను ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు ఈ స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధి విధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామ కృష్ణారావు, జయేష్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, TGIIC MD విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ. వెంకట రమణ, శ్రీని రాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకు స్థాపన చేశారని, ఈ నిర్మాణ పనులు ముగిసేంతవరకు ఈ యూనివర్సిటీ ని తాత్కాలిక భవనంలో



నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు గాను, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా గానీ, నాక్ లేదా నిథమ్ లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఈ యూనివర్సిటీ చైర్-పర్సన్ గా ఆనంద్ మహేంద్రను, శ్రీనివాస సి రాజు ను కో-చైర్మన్ గా నియమించడం జరిగిందని అన్నారు.

ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా, తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్స్ లు, డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణ నిమిత్తం దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన SBI , NAC , Dr . Reddi , TVAGA , ADAANI లు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించారని వీరితోపాటు CII కూడా ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ యూనివర్సిటీ కి సంబంధించిన లోగో ను, %ఔవఎంథ్వ% ను ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ యూనివర్సిటీ లో కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో కూడిన ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.



రాష్ట్ర పర్యటన ముగించుకొని న్యూ ఢిల్లీ బయలుదేరిన ఉప రాష్ట్రపతికి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వీడ్కోలు పలికిన రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ శర్మ, రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కారా వేణుగోపాల్, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, రంగ రెడ్డి జిల్లా కలెక్టర్ తదితరులు

# కలెక్టర్ నేతృత్వంలో ఫ్లాట్ రిబ్బన్ కేబుల్ కమిటీలు

- పోడు పట్టాల మంజూరు కోసం
- కలెక్టర్ నేతృత్వంలో ఫ్లాట్ రిబ్బన్ కేబుల్ కమిటీలు
- పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయనున్న కమిటీలు
- త్వరగా పని పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్ :**

పోడు పట్టాల సమస్యలను త్వరగా పరిష్కరించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సత్వరం క్షేత్రస్థాయిలో పర్యటించి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అర్హులకు పోడు పట్టాలివ్వాలని.. పట్టాలిచ్చేందుకు అర్హత సాధించని వారికి కారణాలు చెప్పి దరఖాస్తులను క్లియర్ చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. పోడు పట్టాల సమస్యలు, పోడు భూముల సమస్యల పై మంత్రులు కొండా సురేఖ, సీతక్క సచివాలయంలో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏజెన్సీ ప్రాంత ఎంఎల్ఏ లు, పలువురు మైదాన ప్రాంత కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అటవీ శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు, డీఎఫ్ఓ లు, ఐటిడిఏ పీఓ లు పాల్గొన్నారు. పోడు పట్టాల కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరగా క్లియర్ చేసే విధి విధానాల పై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క..అటవీ శాఖ, గిరిజన శాఖ మరింత సమన్వయంతో



పనిచేసి పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పోడు పట్టాల కోసం దరఖాస్తుదారులను పదే పదే తిప్పుకోవడం సరికాదని చెప్పారు.

పోడు పట్టాలు ఇచ్చేందుకు అర్హత లేకపోతే అదే విషయాన్ని దరఖాస్తుదారులకు వివరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎస్టీలు, అటవీ శాఖ సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణాన్ని నివారించేలా చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా అడవులు నరకకుండా ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. అడవుల్లో పండ్ల మొక్కలను పెంచి స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచడం ద్వారా.. అడవుల అందరికీ వేతనం నివారించవచ్చు అన్నారు. అడవుల నరికివేతకు అడవి బిడ్డలే కారణమన్న అభిప్రాయాన్ని మార్చుకోవాలన్నారు. అడవి బిడ్డలున్న చోటే అడవులు భద్రంగా ఉన్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించాలని కోరారు. ఏజెన్సీ ఏరియాలో రహదారుల నిర్మాణానికి, విద్యుత్ లైన్లను, మౌలిక వసతుల కల్పనకు, కేంద్ర నిబంధనలు ఆటకంగా మారాయని, అడవులను కాపాడుకుంటూనే ఆదివాసి గిరిజనుల అభివృద్ధిని ఆకాంక్షించేలా నిబంధనలను సడలించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో పెండింగ్ పోడు దరఖాస్తులను క్లియర్ చేసేలా విధివిధానాలు ఖరారు చేశారు. కలెక్టర్ నేతృత్వంలో అటవి శాఖ, గిరిజన శాఖ స్థానిక ప్రజలు తో అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కమిటీల సిఫార్సులకు అనుగుణంగా కొత్తగా పోడు పట్టాలు మంజూరు చేయనున్నారు.



## సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తంగా

# విస్తరించాలి

- మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో అడుగు పెట్టాలి
- లిథియంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- సింగరేణిపై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**సింగరేణి**

సింగరేణి సంస్థ దేశ స్వాతంత్రం కంటే ముందు నుంచీ ఉన్న సంస్థ. ఎంతో నిష్ణాతులైన, సమర్థులైన సిబ్బంది ఉన్న సంస్థ. బొగ్గు ఉత్పత్తిలో తిరుగులేని నైపుణ్యం ఉన్న సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.

## గూండా రాజకీయాలు చేస్తే చూస్తూ

# ఊరుకోం

- సగం రైతు రుణమాఫీ కూడా చెయ్యని రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పాలి
- కేటీఆర్ విసిరిన సవాల్ ను ఎందుకు స్వీకరించలేదు
- తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్



**హైదరాబాద్ :**

రైతు రుణమాఫీ ప్రజలను డైవర్ట్ చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలా నివాసాలపై దాడులకు దిగుతుందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ మండిపడ్డారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి అధికారిక నివాసంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండించారు. పూర్తిగా రుణ మాఫీ చేయడం చేతకాక ఎక్కడ ప్రజలు ఛీ కొడుతారోననే భయంతోనే ఇలాంటి దాడులకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందని దుయ్యబట్టారు. పూర్తిగా రుణ మాఫీ చేయలేదు.. 6 గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయలేదు.. సిగ్గు ఉంటే రుణమాఫీ పూర్తిగా మాఫీ చేయనందుకు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయ్యాలని డిమాండ్ చేశారు. జూన్ లో కెబినేట్ సమావేశం తరువాత రుణ మాఫీకి రూ. 31900 కోట్లు అవసరమని మీడియా సమావేశంలో చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మూడు విడతలు కలిపి కేవలం రూ. 17933 కోట్లు మాత్రమే ఎలా మాఫీ చేస్తారని ప్రశ్నించారు. సగం మంది రైతులకు కూడా రుణ మాఫీ చేయకుండా పూర్తి రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అందరికీ రుణమాఫీ జరిగితే రైతుల దగ్గరకు నేరుగా వెళుదామా అని నిన్న మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విసిరిన సవాల్ ను ఎందుకు స్వీకరించలేదని ప్రశ్నించారు. 2018లో కొడంగల్ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట మార్చిన రేవంత్ రెడ్డి హరీష్ రావు గారిని రాజీనామా చేయమనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని తెలిపారు.

# కర్ణాటకలో రాజకీయ సంక్షోభం

బెంగళూరు: కర్ణాటక రాజకీయాల్లో మైసూరు ముడా కుంభకోణం కలకలం రేపుతోంది. ఈ కేసులో సిఎం సిద్ధరామయ్య విచారణను ఎదుర్కోనున్నారు. ఇందుకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ పర్మిషన్ ఇచ్చారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల కేటాయింపు వ్యవహారం కర్నాటక సిఎం సిద్ధరామయ్య మెడకు చుట్టుకుంటోంది. ఈ వ్యవహారంలో ఆయనను విచారించేందుకు కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి మంజూరు చేశారు. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17, భారత నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 218కింద సిఎం సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేశారు. తాజా పరిణామాలపై కాంగ్రెస్ భగ్గుమంది. కర్నాటక కాంగ్రెస్ సర్కారును కూల్చేందుకు బిజేపి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వ్యవహారంపై చర్చించేందుకు ఈ సాయంత్రం కర్నాటక కేబినెట్ అత్యవసర సమావేశమవుతోంది. ఈ వ్యవహారంలో ఏం చేయాలనేదానిపై సిద్ధరామయ్యతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి. వేణుగోపాల్ మాట్లాడినట్టు తెలుస్తోంది. మరో వైపు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో సిఎం సిద్ధరామయ్య ఉన్నారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల కుంభకోణం వ్యవహారంలో ముగ్గురు వ్యక్తులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత వాటి విషయమై సంతృప్తి చెందిన గవర్నర్ సిఎంపై విచారణకు అనుమతి మంజూరు చేసినట్టు రాజ్‌భవన్ లేఖ విడుదల చేసింది.

## కాళేశ్వరం కమిటీ విచారణ వేగవంతం

# త్వరలోనే నోటీసులు

హైదరాబాద్ : కాళేశ్వరం బ్యారేజీ.. లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతం చేసింది. విచారణ ఆలస్యం కాకూడదని ఆయన రెండు వారాలపాటు నగరంలోనే మకాం వేయనున్నారు. ఈ కమిషన్ గడువు జూన్ 30తో ముగియగా, మరో రెండు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ గడువు ఈ నెలతో ముగియనున్నది. విచారణలో భాగంగా పలువురు అధికారులు, ఇంజినీర్లు, ప్రైవేటు వ్యక్తులకు కమిషన్ ఇప్పటికే సమన్లు జారీ చేసింది. శనివారం జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ విచారణలో భాగంగా హైదరాబాద్ బీఆర్కే భవన్‌లోని కమిషన్ ఎదుట హాజరయ్యారు. కమిషన్ ఎదుట హాజరై పలు అంశాలపై వివరణ ఇచ్చారు. కమిషన్ విచారణ అనంతరం బయటకు వచ్చిన జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..”కమిషన్ అడిగిన ప్రశ్నలు అన్నింటికీ సమాధానం ఇచ్చాను. తెలంగాణ భవిష్యత్తు కోసమే అన్ని ప్రాజెక్టులను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రీ-డిజైన్ చేశారని, తుమ్మిడిహెట్టి బ్యారేజీ కట్టాలని కేసీఆర్ మదిలో ఉండేదని, కానీ మహారాష్ట్ర ఆ ప్రతిపాదనలకు ఒప్పుకోలేదని వివరించారు. స్టోరేజీ లేకపోవడం వల్ల తుమ్మిడిహట్టి నిర్మాణం ఆలోచన ముందుకు వెళ్లలేదని, సీడబ్ల్యూసీ చెప్పినట్లు 164టీఎంసీల్లో 64టీఎంసీలు తెలంగాణవి కాదనే విషయం రిపోర్టుల్లోనే ఉందన్నారు. వార్ధా నది బ్యారేజీ రూ.2,500కోట్లతో నిర్మాణం అవుతుందని, తుమ్మిడిహట్టికి రూ.7,500ఖర్చు అవుతుందని కేసీఆర్ హయాంలో అంచనా వేశామని, 'వి' ఆకారంలో బ్యారేజీ కట్టడం సాధ్యం కాదు కాబట్టే కట్టలేదన్నారు. తుమ్మిడిహట్టి వద్ద 54టీఎంసీల నీటి లభ్యతే ఉంటుందని అన్ని ఆధారాలు చూపించానని తెలిపారు.. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణ, గోదావరి బేసిన్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 17లక్షల ఎకరాలకు నీళ్లు అందించామని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి జరగలేదని, నేను కమిషన్ ముందు చెప్పిన వాటిని అఫిడవిట్ రూపంలో ఇవ్వాలని అన్నారని, ఈనెల 26న సాక్ష్యాలతో సహా మళ్లీ కమిషన్ ఎదుట హాజరవుతానని ప్రకాశ్ చెప్పారు.

**అఫిడవిట్‌ల పరిశీలన పిదప నోటీస్‌లు**

అఫిడవిట్ల ఆధారంగా తదుపరి విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రెడీ అయింది. అయితే ఇప్పటికే ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, విశ్రాంత ఇంజనీర్లు, ఇతరులను విచారణ చేసిన కమిషన్ వారి వద్ద నుంచి అఫిడవిట్లు స్వీకరించింది. అయితే ఓ మాజీ సీఎస్ మినహా మిగతా అందరూ కమిషన్కు తమ వాదనలను అఫిడవిట్ల రూపంలో సమర్పించారు. అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగా వారు సమర్పించిన వివరాలన్నింటినీ కమిషన్ పూర్తి స్థాయిలో విశ్లేషిస్తోంది. అఫిడవిట్ సమర్పించిన వారికి మరోసారి సమన్లు జారీ చేయబోతున్నట్లు తెలుస్తున్నది. ఈ క్రమంలో గత ప్రభుత్వ పెద్దలకూ నోటీసులు జారీ చేసే అవకాశాలు ఉన్నాయనే చర్చ జరుగుతున్నది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే సాంకేతిక అంశాలపై కసరత్తు దాదాపు పూర్తి చేసిన కమిషన్ ఇక ఆర్థిక అంశాలపై కూడా దృష్టి సారించినట్లు సమాచారం.

# శభాష్ సీతక్క

## ప్రశంసించిన మాజీ మంత్రి గీతా రెడ్డి



శభాష్ సీతక్క.. మంత్రిగా బాగా పనిచేస్తున్నావు. స్టైల్ ఆఫ్ ఫంక్షనింగ్ బాగుంది. ఇదే ఒరవడిని కొనసాగించు. మంచి పేరు వస్తుంది. కొత్తగా మంత్రివైనా.. మీ నేతృత్వంలో పంచాయతీరాజ్ గ్రామీనాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖల పనితీరులో కొత్తదనం కనిపిస్తోంది...అంటూ మాజీ మంత్రి గీతారెడ్డి మంత్రి సీతక్కను ప్రశంసించారు. మాదాపూర్ లో రూరల్ విమెన్ లీడర్షిప్ ప్రోగ్రాం ప్రారంభ సందర్భంగా..గీతా రెడ్డి అభినందించడం తో సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ఆదేశాలు..

హైదరాబాద్ : దేశంలో డాక్టర్లు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులతో కేంద్రం అప్రమత్తమైంది.. విధుల్లో ఉన్న డాక్టర్లు, సిబ్బందిపై దాడి జరిగిన 6 గంటల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ శాఖ కోరింది. ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయించే బాధ్యత హాస్పిటల్, కాలేజీ చీఫ్ దే బాధ్యత అంటూ దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది..

## సదాశివపేట పట్టణంలో రావ్స్ ఇంటర్నేషనల్ పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో పిల్లలకు కంటి చూపు పరీక్షలు





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్థానిక రావ్స్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం సీ.ఈ.వో నితిన్ రావు ప్రిన్సిపాల్ వీణ ధరి.మంజుల ఆధ్వర్యంలో ఢిల్లీలో ఉన్న ఎన్.జీ. వో.సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు పిల్లలకు కంటి చూపు మెరుగు కొరకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది సర్వేంద్రియానం సమానం ప్రధానం అంటారు కావున విద్యార్థుల కంటి చూపు మెరుగు కొరకు పిల్లలకు ఆకుకూరలు పండ్లు పోషకాహారం ఇవ్వాలని సెల్ ఫోన్ లో గేమ్స్ ఆడ నివ్వకూడదు అని అవసరం ఉన్నంత వరకే ఫోన్ల ను ఉపయోగించాలని తల్లిదండ్రులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనీ కంటి పరీక్షలు చేయించుకున్నారు

## హింసాకాండను, ఉగ్రవాదాన్ని, ప్రోత్సహిస్తున్న దేశాలను ఐక్యరాజ్యసమితి నుండి శాశ్వత సభ్యత్వాన్ని రద్దు చేయాలని,





సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో హిందూ వ్యతిరేక శక్తులను పూర్తిగా అణిచివేయాలని హైందవ సోదరు పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడి నిరసనగా పార్టీలకు అతీతంగా,హైందవ హిందు సోదరుల ఆధ్వర్యంలో సదాశివ పేట పట్టణంలోని బసవేశ్వర మందిరం నుండి పట్టణ పురవీధుల గుండా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు భారీఎత్తున ర్యాలీ నిర్వహించారు. పట్టణ బందుకు వాణిజ్య సంస్థలు, వ్యాపారుల,విద్యా సంస్థలు పూర్తి మద్దతు ఇచ్చారు. పట్టణ హిందూ ఐక్యవేదిక ప్రముఖులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసకాండను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ప్రపంచదేశాలకు శాంతినీ ప్రసాదించి దేశం భారతదేశం అని కొనియాడారు. హిందువులైన పసి పిల్లలపై,మహిళలుపై, వృద్ధులపై హిందూ వ్యతిరేక శక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు. సనాతన ధర్మాన్ని, హిందూజాతిని సమగ్రంగా కాపాడుకునే బాధ్యత భారతదేశ ప్రతిపౌరునిపై ఉందని వారు గుర్తు చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ల నిరసన.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం. కోల్కత్తాలో డాక్టర్ పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సంగారెడ్డి ఆసుపత్రి ముందు డాక్టర్లు శనివారం నిరసన తెలిపారు. డాక్టర్స్ అసోసియేషన్ యూనియన్ మేరకు అందరూ ధర్నాలు చేయాలని తెలుపగా సంగారెడ్డిలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద పెద్ద ఎత్తున డాక్టర్లు నినాదాలు చేశారు. నిందితుడిని కఠినంగా ఉరిదీసి శిక్షించాలని డాక్టర్ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిందితునికి శిక్ష పడే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. భారతావని తలదించుకునేలా వివిధ నగరాల్లో జరుగుతున్న అఘాయిత్యాలకు నిరసనగా డాక్టర్లు చేపడుతున్న అటువంటి నిరాశన కార్యక్రమాలు ఆందోళన కలకత్తాలో జరిగినటువంటి నేరానికి న్యాయవాదులే తలదించుకుని పరిస్థితి ఏర్పడిందని డాక్టర్లు పెద్ద ఎత్తున నిదానాలు చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునావృతం కారు కూడదు అనుకుంటే నిందితుడిని కఠినంగా ఉరితీసి శిక్షించాలని డాక్టర్లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీని వెనుక ఇలాంటి రాజకీయ కుట్రలు ఉన్న మాలాంటి రాజకీయాలు నాయకులను కూడా వదలదని డాక్టర్లు తెలిపారు. ఏది ఏమైనా సభ్య సమాజం తలవంచుకునేలా ఇలాంటి చర్యలు జరగకుండా ఉండాలంటే నిరుతునికి కఠిన శిక్ష వేయవలసింది అని పలువురు విద్యార్థులు కూడా భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్లు కళాశాల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## హవేలీ ఘనపురం మండల కేంద్రంలో ఆర్ఎంపీ డాక్టర్ లా నిరసన.......



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు..మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలంలో చౌరస్తా వద్ద ఆర్ఎంపీ డాక్టర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డాక్టర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ కోల్ కత్త లోని ట్రైనింగ్ వైద్యరాలపై అత్యాచార ఘటన నిరసిస్తూ మండలంలో శనివారం నాడు ఆర్.ఎం.పి, పిఎంపి డాక్టర్లతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ట్రైనీ డాక్టర్ మృతికి కారకులైన వారిని న్యాయపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వైద్యుల పట్ల దేశంలో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ఐఎంఏ నిబంధనల మేరకు ఆర్ఎంపి పిఎంపి డాక్టర్ అసోసియేషన్ తరఫున నిరసన చేపట్టాలని తెలిపారు కార్యక్రమంలో మండల డాక్టర్ల సంగం ఉపాధ్యక్షులు లింగం ,సెక్రటరీ కృష్ణ, రాములు ,ప్రవీణ్ కుమార్, గణేష్, రామచంద్రం, ఆనంద్, రవి ,అంజయ్య ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్కత్తాలో జూనియర్ వైద్యురాలపై అత్యాచార చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో కోల్కత్తాలోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారం కు నిరసనగా నిర్వహించి నిరసనుడం జరిగింది.శనివారంఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ అత్యాచారం ఎంతో బాధాకరంఅలాగే ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు పెరిగిపోయి ప్రభుత్వ అండతో మహిళలపై దాడులు చేయడం సరికాదన్నారు. డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితున్ని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ .పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయకపోతే ఏబీవీపీఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ నిఖిల్ అభిషేక్ చింటూ సాత్విక్ రితిక్ సాయి నందు తదితరులు పాల్గొన్నారు .

## సూరారం గ్రామపంచాయతీలో సెక్రెటరీ సంపత్ కు సన్మానంచేయడం జరిగింది



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో పెద్దలు మాజీ సర్పంచ్ రజియా బేగం మాజీ ఉపసర్పంచ్ విట్టల్ మాజీ వార్డ్ మెంబర్లు నర్సింహులు శ్రీనివాస్ వాజిత్ ఖదీర్ పెద్దలు సత్తయ్య యూసుఫ్ సిజావుద్దీన్ బందయ్యా సంతోష్ చంద్రమౌళి కృష్ణ సురేష్ కుమార్ సాబీర్ నారాయణ గౌడ్ గొల్ల రాజు చోటు చంద్రయ్య ముస్తాక్ పాల్గొన్నారు

## శంకర్‌పల్లి బిజెపి మున్సిపల్ కార్యదర్శిగా బిసోల్ల వెంకటేష్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్శంకర్‌పల్లి బిజెపి మున్సిపల్ కార్యదర్శిగా బిసోళ్ళ వెంకటేష్ నియమితులయ్యారు. శనివారం మునిసిపల్ అధ్యక్షుడు సురేష్ యాదవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపునకై పాటు పడతానని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ ఆర్థిక సహాయం చేసిన అయిత పరంజ్యోతి



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్.మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో ,గత కొన్ని సంవత్సరాల క్రితం, గ్రామపంచాయతీ సఫాయి కార్మికులుగా, పనిచేసిన ఎర్ర పెద్ద లచ్చవ్వ, మరియు, ఎర్ర దుర్గయ్య, వీరు మరణించిన విషయం తెలుసుకొని ,అయిత పరంజ్యోతి వారి రెండు కుటుంబాలకు ,ఒక్కొక్కరికి 3000 రూపాయలు ,తో పాటు మరియు 100 కేజీల బియ్యము బ్యాగులను, అందజేశారు ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి , కట్ట శ్రీనివాస్ ,శంకర్ సాదు, జనరల్ సింగ్ ,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్. స్కూల్ లో అడ్వాన్స్ గా రక్షాబంధన్ సెలబ్రేషన్ కృష్ణ కుమార్ అధ్యక్షతన ఘనంగా



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్.చేగుంట మండల్ పట్టణ కేంద్రంలో ,నాడు 17.09.2024 శనివారం బ్రిలియంట్ ప్రవేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో , అడ్వాన్స్ గా రక్షాబంధన్ సెలబ్రేషన్ నిర్వహించారు. చిన్న పిల్లల.నుండి పెద్ద పిల్లల వరకు ఉన్న బాలికలతో బాలురులకు రాఖిలు కట్టుకొన్ని ,రక్షబంధన్ ఘనంగా నిర్వహించి. మరియు ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులకు ,కూడా రాఖీలు కట్టకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ .
డైరెక్టర్స్ . అరిఫ్. సురేష్. మరియు బ్రిలియంట్ స్కూల్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు చిల్డ్రన్స్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ర్యాలీ.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి కీమాణిక్యం. సంగారెడ్డి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ అతిథి గృహం వరకు ఉద్యోగులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. జనరల్ మేనేజర్ రాజా రాజేశ్వరి మాట్లాడుతూ, ప్రజలకు ఫోర్ జి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రైవేట్ టెలికం ఆపరేటర్ల కంటే బిఎస్ఎన్ఎల్ లో తక్కువ ధరకే రీచార్జ్ ప్లాన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇతర ప్రవేట్ కంపెనీల కంటే బిఎస్ఎన్ఎల్ 4%స్త్ర% సేవలను అందుబాటులోకి తీసుకురావడం ప్రైవేట్ టెలికం కంపెనీలకంటే బిఎస్ఎన్ఎల్ లో తక్కువ రీఛార్జ్ ఉంటుంది కనుక అందరూ బిఎస్ఎన్ఎల్ సిమ్లను వాడాలని ఆమె తెలిపారు. ఇకనుంచి బిఎస్ఎన్ఎల్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫోర్ జి సేవలు అందిస్తుందని ఆమె తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కూడా జాబుతం చేసి అందుబాటులోకి తీసుకొస్తామని జనరల్ మేనేజర్ తెలిపారు. ప్రజలు కూడా బిఎస్ఎన్ఎల్ సిమ్లను తీసుకొని ప్రైవేట్ సేవాలను మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు అందరు పాల్గొన్నారు అని ఆమె తెలిపారు.

## డాక్టర్ పై అత్యాచారశీ చేసిన కిరాతకులకు ఉరిశిక్ష విధించాలి: డాక్టర్ అమర్ సింగ్



ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ల నిరసన...తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు శనివారం రోజున ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో కోల్కత్తాలోని ఆర్జీ కార్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డాక్టర్ పై జరిగిన క్రూరమైన అత్యాచారనికి నిరసనగా నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్ పై అత్యాచారం ఎంతో బాధాకరమని ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకపోవడం, దుండగులు రౌడీలు ఎక్కువగా పెరిగిపోయి ప్రభుత్వ అండదండలతో మహిళలపై దాడులు దురదృష్టకరమన్నారు . డాక్టర్ అని చూడకుండా అతి కిరాతకంగా హింసించి అత్యాచారం చేసిన నిందితుల్ని వెంటనే పట్టుకొని నడి రోడ్డు పై ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు .పశ్చిమ బెంగాల్లో మహిళలపై జరుగుతున్న దాడులను ఆపలేక పోతున్న చేతగాని




ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ...

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నిందితులను వెంటనే పట్టుకొని ఉరితీసి , బాధితురాలికి న్యాయం చేయకపోతే డాక్టర్ లు అంత ఏకమై పెద్ద ఎత్తున ఆందోలనలను నిర్వహిస్తామని సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సంగీత , హారతి , కుమారస్వామి, గురు ప్రసాద్, నర్సులు ఉమా కళ్యాణి, పద్మ, రాధా, ఉమారాణి, హాస్పటల్ సిబ్బంది విజయ్ కుమార్, భాను, రమేష్, ప్రవీణ్ కుమార్,గోవర్ధన్, పవన్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## "భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అందరికీ విద్యా అందించాలి" అని నమ్మిన మహానేత కె.ఎం.పాండు :

-ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి దుర్గారావుశనివారం చింతల్ ప్రధాన రహదారిలోని స్వర్గీయ మహానేత, బాపు "కె.ఎం.పాండు" విగ్రహం వద్ద నిర్వహించిన కె.ఎం.పాండు 79 వ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాల్గొని వారి నాన్నగారైన కె.ఎం.పాండు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించి మహానేత సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా మహానేత కె.ఎం.పాండు ని స్మరిస్తూ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రభుత్వంలో నాడు కుత్బుల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న పాండు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ అయిన "జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఏర్పాటుచేయించి అభివృద్ధి చేసిన ఘనత పాండు కి దక్కుతుందన్నారు. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే అందరికీ విద్యా అందించాలని, నిరుపేదల విద్య కోసం అనునిత్యం తపించిన నాయకులు కె.ఎం.పాండు అని అన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగానే ఒకేషనల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగింది. త్వరలోనే డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటుచేస్తామన్నారు. నేడు కుత్బుల్లాపూర్ లోని ఎంతోమంది నాయకులు కుత్బుల్లాపూర్ పాఠశాలలోనే విద్యనభ్యసించారన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం మా నాన్న జయంతి సందర్భంగా నిరుపేద మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా కె.ఎం.పాండు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, కె.ఎం.పాండు అభిమానులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఆర్డీవో సమావేశాన్ని బహిష్కరించిన రైతులు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. ట్రిబుల్ ఆర్ భూ సేకరణ పై సంగారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశాన్ని రైతులు శనివారం బహిష్కరించారు. రైతు సంఘాల నాయకులు జయరాజ్, పృథ్వీరాజ్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రోడ్ కోసం భూములు ఇచ్చే ప్రసక్తి లేదని తెలిపారు. భూములు తీసుకుంటే రైతులు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. భూములు లేక భూములు ఉన్న రైతులు పంటలు సరిగ్గా పండగ ఇబ్బంది అప్పులపాలై భూములు అమ్మలేని స్థితిలో ఇటు అప్పు చేసింది కట్టలేని స్థితిలో ఉన్నారని రైతులకు భూములు విలువ ఎలా ఉందో తెలియదు కానీ రైతులను దగా చేసి భూములు తీసుకోవద్దని జయరాజ్ తెలిపారు. రైతుల భూములు తీసుకుంటే రైతులు బతుకులు ప్రశ్నార్థంగా మారుతాయి అని ఆయన వివరించారు. ప్రభుత్వ ప్రకారం భూముల రేట్లు తక్కువ ఉంటాయి మరి బయట రేట్లు చూస్తే భూముల రేట్లు ఎక్కువ ఉన్నాయి లేదంటే భూమికి భూమి అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాఘవేందర్ రెడ్డి, తుల్జా రెడ్డి, పలువు రైతులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను పక్కాగా చేపట్టాలి

**-జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి:హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓటర్ జాబితా సవరణపై దిశానిర్దేశం చేయగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. హేతుబద్ధంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చేపట్టేందుకు సిద్ధంకావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్-2025)లో భాగంగా బూత్ స్థాయి అధికారుల (బీఎల్వో) ద్వారా ఇంటింటా జాబితాల పరిశీలన చేపట్టాలన్నారు.

ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబరు 1, తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు చేపడుతున్నట్లు వివరించారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆర్డీఓ లను ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులకు శిక్షణను అందించి ఇంటింటి సర్వే చేపట్టాలని సూచించారు. మార్గదర్శకాలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్ఆర్-2025లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు, చేర్పుల్లో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని కలెక్టర్ సూచించారు. జాబితా నుంచి మృతుల వివరాల తొలగింపునకు మరణ ధ్రువీకరణ పత్రం లేదా పంచనామా రికార్డులు తప్పనిసరిగా చూపాలని చెప్పారు. ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో తప్పనిసరిగా సమావేశం ఏర్పాటుచేయాలని వివరించారు. ఓటరు జాబితాలో సాంకేతికంగా ఎలాంటి తప్పులు లేకుండా, ఓటరు సవరణ, మార్పులు చేర్పులు వంటివి చేపట్టి ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని అధికారులును ఆదేశించారు. జిల్లాలో గ్రామం, మండలం వారిగా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి ఓటరు లిస్టులో పేర్ల నమోదు, వాటిలో మార్పులు, చేర్పులను చేయాల్సి ఉంటే పక్కాగా నిర్వహించాలని వివరించారు. అలాగే గ్రామాలు, వార్డుల్లో సంబంధిత అధికారులు పర్యవేక్షించిచే సమయంలో ఆయా చోట్ల చనిపోయిన ఓటర్లను గుర్తించి వారి వివరాలను ఓటరు జాబితా నుండి తొలగించాలని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వారం రోజుల గడువు తర్వాత పేర్లను తొలగించాలని, జాబితాలో ఫొటో తప్పుగా నమోదు అయిన వాటిపై చర్యలుతీసుకోవాలని అన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ పై వచ్చే ఆదేశాలను పాటించాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, , మెదక్ ఆర్ డి ఓ రమాదేవి మెదక్ తాసిల్దార్ శ్రీనివాస్ శివంపేట తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పలు చోట్ల జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సుభాషనగర్ 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటో స్టాండ్ యూనియన్. ఎంపీపీ ఎస్ స్కూల్. సుభాష్ నగర్ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ద్వారంపూడి నాగిరెడ్డి మాట్లాడుతూ నేటి మన స్వాతంత్ర్య సంబరం ఎందరో సమరయోధుల త్యాగ ఫలం భరతమాత దాస్యశృంఖలాలకు విమోచన కలిగించిన అమర వీరుల త్యాగ ఫలాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా మనం కృషి చేయాలి అని దేశ ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు మిఠాయిలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుమ్మడిదల లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడి దల గ్రామ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 90 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన 90 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. హాజరైన మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగరావు, సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నరేందర్ రెడ్డి షేక్ హుస్సేన్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

# ౯౦ఏళ్ల తర్వాత రాఖీ పండుగ రోజున నాలుగు శుభయోగాలు

ఈ ఏడాది రాఖీ పండుగ మరింత ప్రత్యేకంగా ఉండబోతోంది. ఎందుకంటే జ్యోతిష్యం ప్రకారం 90ఏళ్ల తర్వాత ఈ రాఖీ పండగ రోజున నాలుగు శుభ యోగాలు ఏర్పడనున్నాయి. తెలుగు పంచాంగం ప్రకారం రాఖీ పండగ రోజున సర్వార్థ సిద్ధి యోగం, రవియోగం, శోభ యోగం, శ్రవణ నక్షత్రాలతో మహా సంయోగం జరుగబోతోంది. తద్వారా నాలుగు శుభ గ్రహాలు కలిసిపోతున్నాయి. గ్రహాలు, నక్షత్రాల ఈ అద్భుతమైన కలయిక.. సోదరీ సోదరమణుల సంబంధాన్ని బలపరుస్తుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 117 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నిరుపేద ఆడబిడ్డల ఓ వరం లాంటిది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బిక్షపతి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, లబ్ధాదారులు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ హత్యాచారం అనంతరం బెంగాల్‌లో నైట్ షిఫ్ట్‌లో మహిళల కోసం భద్రతా కార్యక్రమం

కోల్‌కతాలో డాక్టర్‌పై అత్యాచారం, హత్య తర్వాత రాత్రి షిఫ్టుల్లో పనిచేసే మహిళల భద్రత కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 'రత్తిరేర్ శాతి' పేరుతో ఒక ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. నిర్దేశిత రెస్ట్‌రూమ్‌లు, %జజుఎ% పర్యవేక్షణ, జంటగా పని చేయడం మొదలైనవి ఇందులో భాగంగా ఉన్నాయి. ఒక ప్రత్యేక ఫోన్ యాప్‌ని అభివృద్ధి చేసి, మహిళల ఫోన్‌లలో తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేస్తారు. ఈ యాప్ పోలీసులకు లింక్ చేయబడుతుంది.

# కోల్ కత్త ఘటనపై భారీ ర్యాలీ నిర్వహించిన రాందేవ్ రావు ఆసుపత్రి యజమాన్యం




కూకట్ పల్లి ఆగస్టు 17 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. వైద్యో నారాయణో హరిః. వైద్యుడు దేవునితో సమానం అని భావించే మన దేశంలో కరోనా లాంటి మహమ్మారి నుంచి సమాజాన్ని కాపాడటం కోసం ఫ్రంట్ లైన్ వారియర్స్ గా నిలబడి తమ ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా పోరాడినటువంటి ఉన్నతమైన స్థానం లో ఉన్న వైద్య రంగం లో ఉన్న వాళ్ళ పై దేశం లో పలు చోట్ల జరుగుతున్న అమానుషమైన ఘటనలు ఈ సమాజాన్ని కలచి వేస్తున్నాయి. , షాద్ నగర్ లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో విధులలో ఉన్న నర్సింగ్ ఆఫీసర్ పై జరిగిన దాడి, మరియు కొల్ కత్తా మెడికల్ కళాశాల ఆసుపత్రి లో పీజీ వైద్యురాలిపై పాశవికంగా జరిగిన అత్యాచారం ఈ కిరాతకులకు ఖచ్చితం గా కఠిన శిక్ష పడాలి. కార్యక్రమంలో డా "ఛాయా దేవి అబ్‌స్టిక్ అండ్ గైనిక్ డా . శ్యామల ( జనరల్ ఫీజీసియన్) హాస్పటల్ మెడికల్ డైరెక్టర్ డా ". కమలాకర్ , హాస్పిటల్ సీఈఓ డా ". యోబు ,క్యాండిల్స్ వెలిగించి సంతాపం తెలిపి ర్యాలీ ప్రారంభించారు.కేపీ హెచ్ బి రోడ్డు no.1 లోని గాంధీ విగ్రహం వరకు అందరూ కలిసి ర్యాలీ గా వెళ్లరు.

# నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్




పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. 70 లక్షల రూపాయల నిధులతో భవనాలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. హాజరైన పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాధమిక పోలీసింగ్ కు ప్రాధాన్యతనివ్వండి

**ప్రజల భద్రత తో పాటు మన భద్రత కూడా చాలా ముఖ్యం**

**జిల్లా పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మల్టిజోన్-1 ఐజీపి చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్**




కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా సమావేశానికి విచ్చేసిన ఐజీపీ కి జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ లొ సాయుధ బలగలా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లొ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుల పనితీరును మరియు నిషేధిత మావోయిస్టుల కదలికల పట్ల ప్రస్తుత స్థితిగతులను జిల్లా శాంతిభద్రతల యొక్క స్థితిగతులను ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ,వారి కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మావోయిస్టు సరిహద్దు ప్రాంతాల్లో వారు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నూతన చట్టలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ కేసులను త్వరతగతిలొ పూర్తి చేయాలి, కన్విక్షన్ రేట్ ను పెంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడంలో జిల్లా పోలీసులు పనిచేయాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 5ఎస్ అమల్లో భాగంగా పోలీస్ స్టేషన్లోని రికార్డులను, ఫైళ్లను ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రతీ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ అప్రమత్తం చేయాలని తెలియజేసారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్,మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# కొలకత్తా ఆసుపత్రి ఘటన పై నిరసన ర్యాలీ!

## హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని.!



: ఈ నెల 9న కోల్‌కతాలోని ఓ గవర్నమెంట్? మెడికల్? కాలేజీలో డ్యూటీలో ఉన్న మహిళ డాక్టర్?ను అర్ధరాత్రి కొందరు దుండగులు ఆమెను రేప్? చేసి హత్య చేశారుకోల్‌కతాలో పీజీ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ ఈ రోజు కాకతీయ మెడికల్ కాలేజీ ఆవరణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని నిందితులను కఠినంగా శిక్షించాలంటూ, ఆపద సమయంలో ప్రాణాలను కాపాడే వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని, వైద్యులకు రక్షణ కల్పించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలని పాల్గొన్న వారందరు ఏక కంఠం తో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ఆర్ఎంఓ డాక్టర్ దీపక్ రెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 21న ఓరియంట్ టెక్నాలజీస్ ఐపీఓ

ఓరియంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఐపీఓ ఆగస్టు 21 నుంచి ఆగస్టు 23 వరకు కొనసాగుతుందని ఆ కంపెనీ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.195- 206గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.215 కోట్లు సమీకరించాలని నిర్ణయించుకుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 72 (ఒక లాట్) షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది.

వీటితో పాటు ఆఫర్ ఫర్ సేల్ కింద రూ.95 కోట్లు విలువ చేసే 46 లక్షల ఈక్విటీ షేర్లను అందుబాటులో ఉంచనుంది. మొత్తం షేర్లలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు 50 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, నాన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం కేటాయించారు. తాజా ఇష్యూ ద్వారా వచ్చే మొత్తంలో రూ.79.65 కోట్ల నిధులను మూలధన వ్యయాల కోసం, రూ.10.35 కోట్లను నవీముంబయిలోని కార్యాలయ ప్రాంగణం కోసం, ఇతర మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. ఓరియంట్ టెక్నాలజీస్ లిమిటెడ్.. చాలా ఏళ్లుగా ఐటీ, క్లౌడ్, డేటా మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఉత్పత్తులను అందిస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్ ఫార్మా రంగాల్లో క్లయింట్లను కలిగి ఉంది. కోల్ ఇండియా, జ్యోతి ల్యాబ్స్, ఏసీజీ, ఇంటెగ్రాన్, బ్లూచిప్, ట్రేడ్ బుల్స్ వంటి సంస్థలు ఈ కంపెనీ క్లెయింట్లుగా ఉన్నాయి. ఎలారా




క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఏకైక బుక్ రన్నింగ్ లీడ్‌గా వ్యవహరిస్తోంది. ముంబయి, పుణె, అహ్మదాబాద్, దిల్లీ, బెంగళూరు, చెన్నై సహా అనేక నగరాల్లో ఈ కంపెనీ కార్యాలయాలు ఉన్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.602.89 కోట్ల ఆదాయాన్ని నివేదించింది. అదే సమయంలో రూ.41.45 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసినట్లు వెల్లడించింది.

# గూగుల్ స్టోరేజ్ ఫుల్ అయిందా..




ఆండ్రాయిడ్ ఫోన్లు, కంప్యూటర్లు వాడే వారందరికీ గూగుల్ స్టోరేజీ గురించి స్పెషల్ గా చెప్పాల్సిన అసవరం లేదు.. గూగుల్ సర్వీసులు వినియోగించేవారందరికీ 15జీబీ కాంప్లిమెంటరీ డేటాను గూగుల్ అందజేస్తుంది. గూగుల్ డ్రైవ్, జీమెయిల్, గూగుల్ ఫొటోస్ లాంటి సర్వీసులన్నింటికీ ఈ స్టోరేజీనే ఆధారంగా ఉంటుంది. దీంతో చాలా మందికి ఈ స్టోరేజీ ఫుల్ చూపిస్తుంది. ఒకవేళ అదనపు స్టోరేజీ కావాలంటే గూగుల్ వన్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పాడుతుంది. నెలకు లేదా ఏడాదికి సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సి ఉండనుంది. కానీ, కొన్ని టిప్స్ పాటించడం వల్ల మరి కొంత కాలం పాటు ఎలాంటి డబ్బులూ చెల్లించకుండానే మీ గూగుల్ స్టోరేజీని నిర్వహించుకొవచ్చు. అయితే, గూగుల్ స్టోరేజీని క్లీనప్ చేయడానికి గూగుల్ డ్రైవ్, గూగుల్ ఫొటోస్, జీమెయిల్ లాంటి సర్వీసుల్లో ఉన్న అనవసరమైన డేటాను రిమూవ్ చేయాలి.. ఇందుకోసం కొన్ని ఫైల్స్ డిలీట్ చేయాలి.. ఈ పని త్వరగా, సులువుగా పూర్తి కావాలంటే మొబైల్ ఫోన్ కంటే కూడా డెస్క్‌టాప్/ ల్యాప్‌టాప్ వాడటం మంచిది అన్నారు. ఇందుకోసం ముందుగా గూగుల్ వన్ స్టోరేజీ మేనేజర్‌కి వెళితే దేనికంత స్టోరేజీ అవుతోందో మనకు చూపిస్తుంది. ఏయే సర్వీసుల్లో పెద్ద పెద్ద ఫైల్స్ ఉన్నాయో రివ్యూ చేసుకోవచ్చు.. దాని ఆధారంగా ఆయా సర్వీసులపై క్లిక్ చేస్తే డిలీట్ చేసే ఫైల్స్ కనిపిస్తాయి. వాటిని ఈజీగా డిలీట్ చేయొచ్చు అన్నమాట. అలాగే, మనం నిత్యం ఎన్నో వెబ్‌సైట్లను ఓపెన్ చేస్తుంటాం.. అవి ఎప్పటికప్పుడు ప్రమోషనల్ మెయిల్స్ పంపిస్తాయి.. దీంతో మన జీమెయిల్ ఇన్‌బాక్స్ నిండిపోతుంది.. ఇలాంటి మెయిల్స్‌ను తొలగించడంతో స్పేస్‌ను ఏర్పడుతుంది.

# సెబీ ఛైర్ పర్సన్ మాధాబీ పూరీ బుచ్



దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' ఛైర్‌పర్సన్ మాధాబీ పూరీ బుచ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలుస్తున్నది. 2017లో సెబీ హోల్ టైం సభ్యురాలిగా చేరినప్పటి నుంచి 2022లో సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన తర్వాత గత ఏడేండ్లుగా మాధాబీ పూరీ బుచ్.. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించారని అధికార పత్రాల్లో సమాచారం వెల్లడిస్తోంది. భారత కుబేరుడు గౌతం అదానీ ఆధ్వర్యంలో అదానీ గ్రూప్ సంస్థల్లో పెట్టుబడులు, అవకతవకలపై యూఎస్ షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై సెబీ దర్యాప్తు చేసింది. ఈ విషయంలో మాధాబీ పూరీ బుచ్ 'పరస్పర విరుద్ధ ప్రయోజనాలు' నిబంధనను ఉల్లంఘించినట్లు ఆ సాక్షాధారాలు చెబుతున్నాయి. ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచుతున్నారని, ఆస్తులకు మించిన రుణాలు తీసుకున్నారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీంతో గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి వరకూ అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయినా ఇప్పుడిప్పుడే రికవరీ సాధిస్తున్నది. అదానీ గ్రూప్ లావాదేవీలపై దర్యాప్తు నిర్వహించింది. ఆరోపణలకు ఆధారాలు చూపాలంటూ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంస్థకు సెబీ నోటీసులు జారీ చేసింది. దీనికి ప్రతిగా విదేశాల్లోని అదానీ అనుబంధ సంస్థల్లో సెబీ ఛైర్‌పర్సన్ మాధాబీ పూరీ బుచ్, ఆమె భర్త ధావల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీనిపై ఈ నెల 11న ప్రకటన చేసిన మాధాబీ పూరీ బుచ్ దంపతులు.. హిండెన్ బర్గ్ తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నదని ఆరోపించారు. తాము పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడటం లేదని పేర్కొన్నారు. సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా పార్ట్‌నర్స్, భారత్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా అడ్వైజరీ సంస్థలను మాధాబీ పూరీ బుచ్ దంపతులు నిర్వహిస్తున్నారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. సెబీలో హోల్ టైం మెంబర్ గా 2017లో చేరిన మాధాబీ పూరీ బుచ్.. 2022లో సంస్థ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు.

# నెలకు రూ. 6లక్షల వేతనంతో ఉద్యోగాలు

ఢిల్లీలోని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ)లో ఒప్పంద ప్రాతిపదికన 4 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, సీఏ, ఐసీడబ్ల్యూఏ, ఎంబీఏ, ఎల్ఎల్‌బీ, పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంపికైన వారికి పోస్టును అనుసరించి నెలకు రూ.2.35 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు వేతనం ఉంటుంది. ఆసక్తి గల వారు ఈనెల 30 లోపు https://nhai.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోగలరు.

# ఎబ్కోలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసిన వార్‌బర్గ్ పింకస్


గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ 'వార్‌బర్గ్ పింకస్'..ఫర్నీచర్ ఫిట్టింగ్స్, ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ విభాగంలో ప్రముఖ భారతీయ సంస్థ అయిన 'ఎబ్కో ప్రైవేట్ లిమిటెడ్'లో మెజారిటీ వాటాను కొనుగోలు చేసినట్లు కంపెనీ ఈ రోజు తెలిపింది. ఎబ్కో ప్రైవేట్ లిమిటెడ్ విలువ రూ.3,000-3,200 కోట్లు. ఇప్పటి నుంచి 'ఎబ్కో' మైనారిటీ వాటాను కలిగి ఉన్నప్పటికీ, భవిష్యత్తులో సంస్థ కార్యకలాపాల్లో చురుకుగానే వ్యవహరిస్తామని తెలిపింది. 1963లో స్థాపితమయిన 'ఎబ్కో' భారత్‌లో పురాతన ఫర్నీచర్ ఫిట్టింగ్స్, ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ బ్రాండ్లలో ఒకటి. ముంబై కేంద్రంగా కంపెనీ బెడ్, వార్డ్రోబ్ ఫిట్టింగ్స్, కిచెన్ సిస్టమ్స్, యాక్సెసరీస్, ఆఫీస్ ఫర్నీచర్ ఫిట్టింగ్స్, విండో/డోర్ హార్డ్‌వేర్, ఫర్నీచర్ లైట్ల విభాగాల్లో విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందజేస్తుందని సంస్థ తెలిపింది. కంపెనీ దేశవ్యాప్తంగా 5500కు పైగా రిటైల్ టచ్‌పాయింట్లను కలిగి ఉంది. సంస్థకు మహారాష్ట్రలో మూడు తయారీ ప్లాంట్‌లు ఉన్నాయి. భారత్‌లో జనాభాకు అనుకూలంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పెరుగుతున్నందున భవిష్యత్తులో ఫర్నీచర్ మాడ్యులరైజేషన్ వృద్ధి మెరుగ్గా ఉంటుందని 'వార్‌బర్గ్ పింకస్ ఇండియా', ఎండీ అనిష్ సరాఫ్ తెలిపారు.

# 'రియల్టీ' పీఈ పెట్టుబడులు అదుర్స్



హైదరాబాద్‌తో సహా దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో స్థిరాస్తి (రియల్టీ) రంగం కళకళలాడుతోంది. ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య కాలంలో ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు ఈ ఆరు ప్రధాన నగరాల్లోని కార్యాలయ, నివాస గృహ ప్రాజెక్టుల్లో 390 కోట్ల డాలర్ల (సుమారు రూ.32,736 కోట్లు) పెట్టుబడులు పెట్టాయి. గత ఏడాది (2023) మొత్తానికి చేసిన పెట్టుబడుల్లో ఇది 70 శాతానికి సమానమని రియల్టీ కన్సల్టెన్సీ సంస్థ 'కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్' ఒక నివేదికలో తెలిపింది. ఇందులో 63.33 కోట్ల డాలర్ల అత్యధిక పీఈ పెట్టుబడులను ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం ఆకర్షించింది. ఈ ప్రాంతంలో కార్యాలయాల స్పేస్‌తో పాటు హై ఎండ్ లగ్జరీ ఇళ్లకూ మంచి డిమాండ్ ఉందని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం తర్వాత 50.95 కోట్ల డాలర్ల పీఈ పెట్టుబడులతో ఐటీ సిటీ బెంగళూరు రెండో స్థానం ఆక్రమించింది. పీఈ పెట్టుబడులను ఆకర్షించడంలో బెంగళూరు తర్వాత హైదరాబాద్ మహానగరం మూడో స్థానంలో నిలిచింది. ఈ కాలంలో నగరంలోని కార్యాలయాలు, నివాస గృహాల ప్రాజెక్టులు 31.99 కోట్ల డాలర్ల (రూ.2,685 కోట్లు) పీఈ పెట్టుబడులు ఆకర్షించాయి. హైదరాబాద్ తర్వాత చెన్నై (23.47 కోట్ల డాలర్లు), పుణె (15.17 కోట్ల డాలర్లు), ముంబై (14.7 కోట్ల డాలర్లు) నగరాలు పీఈ పెట్టుబడులు ఆకర్షించడంలో ముందున్నాయని కుష్‌మన్ తెలిపింది.

# ఆ ఏడాదికల్లా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



భారత్ 2027 వరకు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా అవతరిస్తుందని అంతర్జాతీయ ద్రవ్య నిధి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీతా గోపీనాథ్ అంచనా వేశారు. భారత్ వృద్ధి రేటు... అంచనాల కంటే మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ వినియోగం పుంజుకుంటుందనీ, రుతుపవనాలు అనుకూలంగా ఉండటంతో దేశవ్యాప్తంగా పంటల విస్తీర్ణం పెరిగిందని ఆమె తెలిపారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "భారత వృద్ధి గత ఆర్థిక సంవత్సరంలో మేం ఊహించిన దానికంటే చాలా మెరుగ్గా ఉంది. దానిని కొనసాగించేందుకు తీసుకునే చర్యలు ఈ ఏడాది మా అంచనాలపై ప్రభావం చూపుతాయి. ప్రైవేట్ వ్యయాలు కూడా పుంజుకోవడం మేం గమనిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాలతో సహా దేశవ్యాప్తంగా వినియోగం పుంజుకోవడం ఆర్థిక వృద్ధికి మంచి సంకేతం. 2023లో ప్రైవేటు వ్యయాల వృద్ధి 4 శాతం మాత్రమే ఉంది. గ్రామాల్లో వ్యయాలు పెరిగేకొద్ది ప్రైవేటు వ్యయాల వృద్ధి కూడా పెరుగుతుంది. వర్షాలు బాగా కురవడంతో పంట ఉత్పత్తి సాధ్యమవుతుంది. తద్వారా గ్రామీణ వినిమయం కూడా పుంజుకుంటుంది. ఈ కారణాలతోనే భారత వృద్ధి రేటు అంచనాలు వేశాం" అని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ గీతా గోపినాథ్ వెల్లడించారు. ఎఫ్ఎంసీజీ, ద్విచక్ర వాహనాల విక్రయాలు, అనుకూల రుతుపవనాల డేటాను పరిగణనలోకి తీసుకుని ఐఎంఎఫ్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి దేశ వృద్ధి రేటు అంచనాను 7 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా ద్రవ్య విధాన కమిటీ ప్రకటనలలో అంచనా వేసిన దానికి ఇది అనుగుణంగా ఉంది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై ఆర్‌బీఐ జరిమానా

కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకో) సహా పలు నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు గాను బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీఓఎం)కు రూ.1.27 కోట్ల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. లోన్ సిస్టమ్ ఫర్ డెలివరీ ఆఫ్ బ్యాంక్ క్రెడిట్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ ఇన్ బ్యాంక్స్‌కు సంబంధించి కొన్ని నిబంధనలను కూడా బీఓఎం ఉల్లంఘించిందని ఆగస్టు 8న విడుదల చేసిన ఆదేశాల్లో ఆర్‌బీఐ పేర్కొంది. అలాగే కేవైసీ, ఎన్‌బీఎఫ్‌సీకి సంబంధించి కొన్ని రకాల నిబంధనలు ఉల్లంఘించిన కారణంతో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌కు రూ.4.90 లక్షలు, పూనావాలా ఫిన్‌కార్ప్ సంస్థకు రూ.10 లక్షల జరిమానాను ఆర్‌బీఐ విధించింది. నోటీసులపై ఈ సంస్థలు ఇచ్చిన వివరణను పరిశీలించాక.. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేల్చి పై జరిమానాలను విధించినట్లు ఆర్‌బీఐ తెలిపింది. పీర్ టు పీర్ రుణ ప్లాట్‌ఫామ్‌లకు నిబంధనలను ఆర్‌బీఐ కఠినం చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం.. బోర్డు ఆమోదించిన విధానానికి అనుగుణంగా రుణ సంస్థలు, రుణ గ్రహీతల అర్హతలు సరిపోకుంటే రుణాలను మంజూరు చేయకూడదు. పీర్- టు పీర్ రుణాలు ఇవ్వడాన్ని ఒక పెట్టుబడి పథకంగా ఆ సంస్థలు ప్రచారం చేసుకోకూడదు. బీమా ఉత్పత్తులను కూడా ఇవి విక్రయించకూడదు.



# సినిమా



## ఆ మూవీ ఒప్పుకోవడానికి కారణం అదే

అందాల ముద్దు గుమ్మ కీర్తి సురేష్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె ఇప్పటికే ఎన్నో తమిళ , తెలుగు సినిమాలలో నటించి రెండు ఇండస్ట్రీ లలో కూడా అద్భుతమైన గుర్తింపును సంపాదించుకుంది. ఇకపోతే ఈ ముద్దు గుమ్మ తాజాగా బేబీ జాన్ అనే మూవీ లో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో ఈ బ్యూటీబాలీవుడ్ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ సినిమా కొన్ని సంవత్సరాల క్రితం కోలీవుడ్ స్టార్ హీరో తలపతి విజయ్ హీరోగా సమంతహీరోయిన్ గా అట్లీ దర్శకత్వంలో రూపొందిన తేరి అనే మూవీ కి అఫిషియల్ రీమేక్ గా రూపొందింది. ఈ సినిమా మరికొన్ని రోజుల్లోనే విడుదల కాబోతోంది. దానితో కీర్తి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఈ సినిమాకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన వివరాలను తెలియజేసింది. తాజా ఇంటర్వ్యూలో భాగంగా కీర్తి సురేష్ మాట్లాడుతూ ... తేరి సినిమాలో సమంత పాత్రను అద్భుతంగా చూపించారు. ఆమె ఆ పాత్రలో ఎంతో బాగా ఒదిగిపోయింది. సాధారణంగా రీమిక్ సినిమాల్లో నటించడం ఎంతో కష్టమైన పని. అలాంటి సినిమాల్లో యాక్ట్ చేయాలి అంటే నాకు చాలా భయం. అయితే బేబీ జాన్మూవీ లో నటించడానికి నేను ఏ మాత్రం భయపడలేదు. ఎందుకంటే హీరోయిన్ పాత్రను చాలా అద్భుతంగా రాశారు. అంతే అద్భుతంగా స్క్రీన్ పై చూపించారు. కథా పరంగా మూవీ యూనిట్ పెద్దగా ఎలాంటి మార్పులు చేయలేదు. తేరి సినిమా విడుదల అయిన 8 ఏళ్ల తర్వాత బేబీ జాన్ తెరకెక్కింది. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా చిన్న చిన్న మార్పులు చేశారు అని కీర్తి సురేష్ తాజా ఇంటర్వ్యూ లో భాగంగా చెప్పుకొచ్చింది. మరి బేబీ జాన్మూవీ తో ఈ బ్యూటీ కి బాలీవుడ్ఇండస్ట్రీ లో ఎలాంటి గుర్తింపు వస్తుందో చూడాలి.



## పంచెకట్టులో బ్రహ్మీ.. ఇంట్రెస్టింగ్‌గా 'బ్రహ్మా ఆనందం' ఫస్ట్ లుక్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ కలిసి ఓ సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. 'బ్రహ్మా ఆనందం' పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇక ఈ ఫస్ట్ లుక్‌లో బ్రహ్మానందం పంచెకట్టులో సాంప్రదాయ లుక్‌లో అలరిస్తున్నాడు. ఈ సినిమాలో తండ్రీ కొడుకులిద్దరూ (బ్రహ్మానందం - రాజా గౌతమ్) ఆన్ స్క్రీన్‌లో తాతామనవళు ్లగా నటిస్తుండటం విశేషం. ఇక ఈ చిత్రాన్ని డిసెంబర్ 6న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. వెన్నెల కిషోర్, ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: మితేష్ పర్వతనేని, సంగీతం: శాండిల్య పిసపాటి, ఆర్ట్: క్రాంతి ప్రియం, రచన-దర్శకత్వం: ఆర్‌వీఎస్ నిఖిల్.


## 'దేవర' నుంచి సైఫ్ అలీ ఖాన్

ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర' ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఇదిలావుంటే నేడు సైఫ్ అలీ ఖాన్ పుట్టినరోజు. ఈ సందర్భంగా మేకర్స్ సైఫ్‌కి విషెస్ తెలుపుతూ.. దేవర నుంచి భైరా గ్లింప్స్ విడుదల చేశారు. ఈ వీడియోలో యోధుడిలా కనిపిస్తున్న బైరా మల్ల యుద్ధంలో ప్రత్యర్థిని ఎత్తి విసిరేస్తునట్టుగా వీడియోలో చూపించారు. ప్రస్తుతం ఈ వీడియో గూస్ బంప్స్ తెప్పిస్తుంది. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై సుధాకర్, హరికృష్ణ కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ స్వరకర్త.



## సుజిత్ సినిమాకు బ్రేక్ పడిందా?

టాలీవుడ్ యువ దర్శకుల జాబితాలో ముందువరుసలో ఉంటాడు సుజిత్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలువడం ఈ డైరెక్టర్ స్పెషాలిటీ.ప్రస్తుతం పవన్ కల్యాణ్‌తో ఓజీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. మరోవైపు సహజసిద్ధమైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నాడు న్యాచురల్ స్టార్ నాని. ఈ ఇద్దరి కాంబోలో ఓ సినిమా రాబోతుందంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అయితే సుజిత్ పలు కారణాల వల్ల నాని సినిమాను ఆపేశాడంటూ ఇండస్ట్రీ సర్కిల్‌లో ఓ వార్త షికారు చేస్తోంది. తాజాగా నాని పుకార్లపై క్లారిటీ ఇచ్చేశాడు. ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం సినిమాలో నటిస్తున్నాడు నాని. ఈ మూవీ ఆగస్టు 29న విడుదల కానుంది. మరోవైపు దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమా పూర్తయ్యాక సుజిత్ సినిమా చేయబోతున్నట్టు హింట్ ఇచ్చేశాడు. అంతేకాదు మాస్ అవతార్‌లో చూపించబోతున్నాడని.. తనను మాస్ హీరోగా చూడాలన్న అభిమానుల కలను సుజిత్ నెరవేర్చబోతున్నాడని చెప్పి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాడు నాని. ఈ స్టార్ యాక్టర్ మరోవైపు హిట్ 3ను కూడా లైన్‌లో పెట్టాడని తెలిసిందే.



## రెడ్‌కలర్ శారీలో జాన్వీకపూర్

సినీ చిత్ర పరిశ్రమలో అలనాటి అందాల తారశ్రీదేవి గురించి అందరికీ తెలిసిందే. ఆమె ఏ సినిమా చేసినా మంచి విజయం సాధించేది. ఒకప్పుడు ఆమె టాలీవుడ్ చిత్ర పరిశ్రమను ఏలిందని చెప్పడం ఆశ్చర్యమేమీ కాదు.ఇప్పుడు ఆమె కూతురు జాన్వీ కపూర్ కూడా పెద్ద హీరోలతో నటిస్తూ వస్తోంది. తాజాగా దేవర మూవీతో ఆమె టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. దక్షిణాదిలో ఆమె జూనియర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమా చేస్తోంది. ఈ మూవీలో జాన్వీ కపూర్ పక్కా పల్లెటూరి యువతిలా కనిపిస్తూ కుర్రాళ్లను తన అందంతో కట్టిపడేస్తోంది. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న దేవర మూవీకి సంబంధించి ఇప్పటికే పోస్టర్స్, సాంగ్స్ విడుదలయ్యాయి. వీటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మూవీలో ఎన్టీఆర్, జాన్వీ కపూర్ జోడీని చూసి తెలుగు ఆడియన్స్ అంతా మురిసిపోతున్నారు. ఒకప్పుడు సీనియర్ ఎన్టీఆర్, శ్రీదేవిని చూసినట్లుగానే ఉందని కామెంట్స్ చేస్తున్నారు. ఈ జంటను చూసి తెలుగు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. దేవర మూవీ నుంచి ఈ మధ్యనే చుట్టమల్లే అనే సాంగ్ రిలీజ్ అయ్యింది. ఈ పాట అందర్నీ ఆకట్టుకుంటోంది. యూట్యూబ్‌లో విడుదలైన ఈ మూవీ సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యిందని చెప్పాలి. ఇకపోతే జాన్వీకపూర్ దేవర మూవీలో ఎన్టీఆర్‌తోనే కాకుండా మెగా పవర్ స్టార్‌రామ్ చరణ్ సరసన మరో సినిమాలో కూడా నటించనుంది. ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సన మూవీకి సంబంధించి ఇప్పటికే అప్ డేట్ వచ్చేసింది. రామ్ చరణ్, జాన్వీకపూర్ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుందని మేకర్స్ ప్రకటించారు. ఈ రెండు సినిమాలే కాకుండా తమిళంలో సూర్యతో ఓ మూవీ చేస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ తన ఫోటోస్ షేర్ చేసింది. ఎర్ర చీరలో సంప్రదాయ లుక్‌లో జాన్వీ కనిపిస్తోంది. తాజాగా జాన్వీ లుక్స్ చూసి నెటిజనష్లు ఫిదా అవుతున్నారు. చీరకట్టులో అచ్చం తన తల్లి శ్రీదేవి లాగానే ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



# చిక్కుల్లో సిద్ధరామయ్య..

## సీఎంను విచారించేందుకు గవర్నర్ అనుమతి



బెంగళూరు: కర్ణాటక రాజకీయాల్లో మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార (ముడా) కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. దానివల్ల ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి.
ఈ కేసులో సీఎం విచారణను ఎదుర్కోనున్నారు. ఇందుకు రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అనుమతి మంజూరు చేశారు. దీనికి సంబంధించిన సమాచారం అందినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.
(ముడా) కుంభకోణంలో సిద్ధూ సతీమణి పార్వతితో పాటు మరికొందరి ప్రమేయం ఉందని ఆరోపిస్తూ సామాజిక కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిద్ధరామయ్య, ఆయన సతీమణి, ఇతర అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ముడా భూకేటాయింపుల్లో జరిగిన అవకతవకల్లో పార్వతి హస్తం ఉందని భాజపా చేసిన ఆరోపణల నేపథ్యంలో ఈ ఫిర్యాదు వచ్చింది.
మైసూరులోని కెసరె గ్రామంలో సిద్ధరామయ్య సతీమణికి మూడు ఎకరాల భూమి ఉండేది. దానిని ఆమె సోదరుడు ఆమెకు కానుకగా ఇచ్చారు. అయితే అభివృద్ధి పనుల్లో భాగంగా 'ముడా' దానిని స్వాధీనం చేసుకుంది. పరిహారంగా 2021లో విజయనగర ప్రాంతంలో 38,283 చదరపు అడుగుల ప్లాట్లను కేటాయించింది. కెసరెలోని ల్యాండ్‌తో పోలిస్తే.. విజయనగరలో భూమి మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉంది. అదే భాజపా విమర్శలకు కారణమైంది. ఆ పార్టీ హయాంలోనే ఈ కేటాయింపు జరిగింది.

# షేక్ హసీనాకు మరో బిగ్ షాక్..!



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీలీగ్ పార్టీ అధ్యక్షురాలు షేక్ హసీనాకు పెద్ద షాక్ తగిలింది. ఇప్పటికే ఆమెపై ఓ హత్య కేసు నమోదు కాగా, తాజాగా మరో హత్య కేసు నమోదైంది. వివరాల్లోకెళ్తే.. హసీనా తన పదవికి రాజీనామా చేయడానికి ముందు విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో 35 ఏళ్ల సెలిమ్ హొసెన్ అనే ఉపాధ్యాయుడు పాల్గొన్నాడు. సెలిమ్ హొసెన్ ఈ ఆందోళనలో పాలు పంచుకున్నందుకు అవామీలీగ్ కార్యకర్తలు అతనిపై పదునైన ఆయుధాలతో దాడి చేసి అతన్ని చంపేశారు. అవామీలీగ్ కార్యకర్తలు హసీనా ఆదేశాలతోనే తన అన్నను ఘోరంగా హత్య చేశారని మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో షేక్ హసీనాపై హత్య అభియోగం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా ఇదివరకే ఆమెపై కిరాణా దుకాణం యజమాని హత్యకు సంభందించి కేసు నమోదయిన విషయం తెలిసిందే.

## మధ్యధరా సముద్రంలో జెట్ విమానం క్రాష్..

ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఎయిర్ షో ఈవెంట్‌లో ప్రమాదం చోటుచేసుకుంది. ఒక జెట్ విమానం ఒక్కసారిగా సముద్రంలోకి దూసుకెళ్లి క్రాష్ అయింది. ఈ ప్రమాదంలో పైలట్ మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఘటన వీడియో తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దక్షిణ ఫ్రాన్స్‌లోని లావాండౌలో శుక్రవారం జరుగుతున్న డి-డే ల్యాండింగ్ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిర్‌షో నిర్వహించారు. ఈ క్రమంలోనే ఫౌగా మెజిస్టర్ జెట్ విమానం మధ్యధరా సముద్రంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మరణించినట్లు ఫ్రాన్స్ అధికారులు తెలిపారు. పైలట్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు. ఈ ఎయిర్‌షోలో ఫ్రెంచ్ వైమానిక దళం 'పాట్రౌల్లె డి ఫ్రాన్స్' ఏరోబాటిక్స్ బృందం కూడా పాల్గొంటుంది. అయితే, క్రాష్ తర్వాత ఈవెంట్‌లో తన ప్రదర్శనను రద్దు చేయాలని బృందం నిర్ణయించుకుంది. కాగా, రెండు రోజుల క్రితం ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ సైనిక జెట్‌లు ఒకదానికి ఒకటి ఢీ కొనడంతో ఇద్దరు సైనిక సిబ్బంది మరణించిన తర్వాత ఈ ఘటన జరగడం గమనార్హం

# ఆదివారంలోగా కేసును తేల్చేయాలి



న్యూఢిల్లీ : జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన నేపథ్యంలో బెంగాల్ సీఎం మమత రాజీనామా చేయాలంటూ శుక్రవారం ఆ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ర్యాలీలు చేపట్టింది. బెంగాల్‌లో శాంతిభద్రతలు అదుపుతప్పాయని.. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లో మాదిరి పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించింది. అయితే బీజేపీ డిమాండ్‌ను టీఎంసీ సీనియర్ నేత కునాల్ ఘోష్ తప్పుబట్టారు. మరోవైపు.. జూనియర్ వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని.. హత్యాచార దోషులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ సీఎం మమత శుక్రవారం కోల్‌కతాలో ర్యాలీ నిర్వహించారు.
వైద్యురాలిపై అత్యాచారం, హత్య వెనుక వాస్తవాలను మరుగన పరిచేందుకే బీజేపీ, సీపీఎం కలిసి ఆర్జీ కర్ ఆస్పత్రిపై దాడికి పాల్పడ్డాయని మమత ఆరోపించారు. హత్యాచారం కేసును ఆదివారంలోగా సీబీఐ అధికారులు తేల్చేయాలని.. దోషులను ఉరితీయాలని ఆమె డిమాండ్ చేశారు.

# బీజేపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖుష్బూ?



చెన్నై: బీజేపీ రాష్ట్ర కార్యాచరణ అధ్యక్షురాలిగా ఆ పార్టీ జాతీయ కమిటీ సభ్యురాలు, ప్రముఖ సినీ నటి ఖుష్బూ నియమితులయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తమపార్టీ అధిష్టానం తగిన నిర్ణయం తీసుకుందని, త్వరలోనే ప్రకటన వస్తుందని బీజేపీ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ రాజకీయ శాస్త్రాన్ని అభ్యసించేందుకు వచ్చే నెల లండన్ వెళ్తున్నారు. ఆరునెలలపాటు ఆయన లండన్‌లోనే వుంటారు. ఈ విషయమై అన్నామలై మాట్లాడుతూ.. తాను లండన్ వెళ్ళినా రాష్ట్ర అధ్యక్షపదవిలోనే కొనసాగుతానని, తన స్థానంలో కొత్తవారిని పార్టీ అధిష్టానం నియమించే ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. అయితే ఆరు నెలలపాటు రాష్ట్రానికి దూరంగా ఉన్నా నాయకులతో తరచూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పార్టీ కార్యాకలాపాలను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. కానీ ఆయన్ని అధ్యక్ష పదవి నుంచి తొలగించాలంటూ పలువురు సీనియర్లు అధిష్టానాన్ని ఆశ్రయించారు. ఆ మేరకు తెలంగాణా మాజీ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, పార్టీ జాతీయ మహిళా కమిటీ కార్యదర్శి వానతి శ్రీనివాసన్, శాసనసభ్యుడు నయినార్ నాగేంద్రన్‌లో ఎవరో ఒకరిని ఈ పదవి వరించనుందని విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే అలాంటిదేమీ లేదని ఢిల్లీ వర్గాలు స్పష్టతనిచ్చాయి. అన్నామలై గైర్హాజరీలో కార్యకలాపాలు నిరాటంకంగా సాగేందుకు బీజేపీ అధిష్టానం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించింది. అన్ని వర్గాలను కలుపుకుపోయే వ్యక్తిని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించాలని బీజేపీ జాతీయ కమిటీ నిర్ణయించినట్లు తెలిసింది. ఆ మేరకు ఖుష్బూను ఎన్నుకుందని తెలుస్తోంది. రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల, సహకార సంఘాల ఎన్నికల వ్యూహరచన రూపొందించే బాధ్యతను, సభ్యత్వ ముమ్మర కార్యక్రమాల నిర్వహణ కూడా కార్యాచరణ అధ్యక్షురాలికే అప్పగించాలని అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం.

# సుడాన్‌లో పారామిలిటరీ దాడిలో 80 మంది మృతి

సెంట్రల్ సూడాన్‌లోని ఒక గ్రామంలో పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ (ఆర్ఎస్ఎఫ్) జరిపిన దాడిలో 80 మంది మరణించారు. సిన్నార్ రాష్ట్రంలోని జల్కిని గ్రామంపై ఆర్ఎస్ఎఫ్ బలగాలు దాడి చేసి బాలికలను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించాయి. స్థానికులు దీనిని అడ్డుకోడానికి యత్నించగా వారు కాల్పులు జరపడంతో ఈ మరణాలు సంభవించాయి. అయితే ఈ రక్తపాతానికి సంబంధించి సుడాన్ పారామిలిటరీ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అయితే సిన్నార్ యువత మాత్రం మాట్లాడుతూ, ఆర్ఎస్ఎఫ్ ఇటీవల కాలంలో గ్రామాలపై దాడి చేస్తుంది. వారి ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని అన్నారు. ఐదు రోజుల క్రితం కూడా ఆర్ఎస్ఎఫ్ గ్రామంపై దాడి చేసింది. విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ, ఇళ్లపై దాడి చేస్తున్నారని వారు చెబుతున్నారు. జూన్ నుండి రాష్ట్ర రాజధాని నగరం సింగాతో సహా సిన్నార్ రాష్ట్రంలోని పెద్ద భూభాగాలను ఆర్ఎస్ఎఫ్ నియంత్రిస్తుంది. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ ప్రకారం, సిన్నార్ రాష్ట్రంలో జరిగిన దాడుల్లో 7,25,000 మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇటీవలి %ఖచీ% డేటా ప్రకారం, దాదాపు 2.2 కోట్ల మంది ప్రజలు పొరుగు దేశాల్లో ఆశ్రయం పొందుతుండగా, దాదాపు 10.7 మిలియన్ల మంది ప్రజలు ఇప్పుడు సుడాన్‌లో అంతర్గతంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## అసంపూర్తిగా ముగిసిన దోహా చర్చలు

జెరూసలెం: ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం సమీప భవిష్యత్తులో ముగిసే అవకాశాలు కనిపించడం లేదు! వాటి మధ్య కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా, ఖతార్, ఈజిప్టు మధ్యవర్తిత్వంలో దోహా వేదికగా రెండు రోజులపాటు జరిగిన చర్చలు శుక్రవారం అసంపూర్తిగానే ముగిశాయి. చర్చలు నిర్మాణాత్మకంగా, సానుకూల వాతావరణంలో సాగినట్లు ఆ మూడు దేశాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నాయి. తదుపరి సమాలోచనలను వచ్చేవారం కైరోలో నిర్వహించనున్నట్లు తెలిపాయి. తాము ప్రతిపాదించిన ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్ ప్రస్తుతం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపాయని కూడా వెల్లడించాయి. హమాస్ అధికార వర్గాలు మాత్రం ఆ ఒప్పందం తమకు అంగీకారం కాదని చెబుతుండటం గమనార్హం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం- ఈజిప్టుతో సరిహద్దు వెంబడి గాజా లోపల తమ బలగాలను కొనసాగిస్తామని ప్రతిపాదిత ఒప్పందంలో ఇజ్రాయెల్ షరతు విధించింది. దానికి హమాస్ ససేమిరా అంటోంది. గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాలను పూర్తిగా ఉపసంహరించుకోవాల్సిందేనని స్పష్టంచేస్తోంది.

# హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో మోగిన ఎన్నికల నగారా

న్యూఢిల్లీ: హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ రెండు అసెంబ్లీకు పోలింగ్ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధుతో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 1న ఒకే విడత పోలింగ్ జరగనుంది. అంతే స్థానాలున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి మాత్రం మూడు విడతల్లో సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. '2024 లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూకాశ్మీర్ ఓటర్లు ఎంతో తెగువ చూపించారు. ఈసారి కూడా అదే ఉత్సాహంతో ఓటింగ్‌లో పాల్గంటారని ఆశిస్తున్నానన్నారు. 'జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, వాటిలో 74 జనరల్, 7- ఎస్‌సి, 9- ఎస్‌టి స్థానాలు. మొత్తం ఓటర్లు 88,66,704 లక్షల మంది (జులై 25 నాటికి) ఉన్నారు. ఓటర్ల తుది జాబితాను 19న అమర్‌నాథ్ యాత్ర ముగిసిన మరుసటి రోజు ప్రకటించనున్నట్లు తెలిపారు. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాల్లో 17 ఎస్‌సి స్థానాలున్నాయి. మిగిలిన 73 స్థానాలు జనరల్ కేటగిరీ కిందకే వస్తాయి. హర్యానాలో 2,03,00,255 మంది ఓటర్లు ఉన్నారు.

## సహచరులే అఘాయిత్యానికి పాల్పడ్డారు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ ఆసుపత్రిపై దాడి చేసిన దుండగుల్లో 25 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. వీరికి ఈ నెల 22వరకు స్థానిక కోర్టు పోలీసు కస్టడీని విధించిందని వివరించారు. మరోవైపు తమ కుమార్తెతో ఆసుపత్రిలో పనిచేసిన సహచరులే ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారని హతురాలి తల్లిదండ్రులు సీబీఐకు తెలిపారు. హత్యతో సంబంధం ఉందని అనుమానిస్తున్న పలువురి పేర్లను వారు దర్యాప్తు సంస్థకు తెలిపినట్లు ఓ అధికారి వెల్లడించారు. దీంతోపాటు హత్య జరిగిన రాత్రి జూనియర్ డాక్టర్‌తోపాటు విధుల్లో ఉన్న ఒక గృహ సిబ్బంది, ఇద్దరు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) ట్రైనీలకు సీబీఐ సమన్లు జారీ చేసింది. ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్ ఘోష్‌ను విచారించింది. మరోవైపు, ముఖ్యమంత్రి పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని భాజపా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు చేపట్టింది.

హత్యాచారం ఘటనలో రాజకీయాలకు తావులేదని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ప్రతివిషయాన్ని భాజపా రాజకీయం చేయాలని చూస్తోందంటూ ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు.

# సెబీ చీఫ్ నిబంధనల ఉల్లంఘన



న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్మన్- మాధాబీ పురీ బుచ్ నిబంధనలను ఉల్లంఘించారు. 2017లో సెబీ హోల్‌టైం సభ్యురాలిగా చేరినప్పటి నుంచి కూడా రెగ్యూలేటరీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఓ కన్సల్టెన్సీ సంస్థ నుంచి ఆదాయాలను ఆర్జిస్తున్నట్లు వెల్లడయ్యింది.
సెబీలో డైరెక్టర్లు, ఛైర్మన్‌గా ఎంపికయ్యేవారు వారు సొంతగా ఎలాంటి కన్సల్టెన్సీలు కలిగి ఉండరాదు. దీనికి భిన్నంగా 2022లో సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన తర్వాత కూడా మాధాబీ పురీ బుచ్ రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించి ఆదాయాలను పొందుతున్నారని పబ్లిక్ డాక్యుమెంట్స్ ఆధారంగా రాయిటర్స్ శుక్రవారం ఓ రిపోర్ట్‌ను వెల్లడించింది. విదేశాల్లోని అదానీ అనుబంధ సంస్థల్లో సెబీ ఛైర్‌పర్సన్ మాధాబీ పురీ బుచ్, ఆమె భర్త ధావల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్‌బర్గ్ ఇటీవల ఓ రిపోర్ట్‌లో తెలిపింది. బెర్ముడా, మారిషస్ వంటి ఆఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో బుచ్ కుటుంబం పెట్టుబడులను కలిగి ఉందని తెలిపింది. అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ ఛైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టుబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయని.. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. సెబీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతూనే మాధాబి కన్సల్టింగ్ సంస్థలను నడుపుతున్నారని.. ఈ నిజాలను నిగ్గు తేల్చాలని హిండెన్‌బర్గ్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ తరుణంలో రాయిటర్స్ తాజా రిపోర్ట్ హిండెన్‌బర్గ్ ఆరోపణలకు మరింత బలాన్ని చేకూర్చింది.

## జువెనైల్‌కు బెయిల్ నిరాకరించొద్దు



న్యూఢిల్లీ : క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొనే జువెనైల్ బెయిల్‌కు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇతర నేరస్థుడితో సంబంధం, బాధితులకు భౌతికంగా, మానసికంగా ప్రమాదం ఉందని తేలితే తప్ప.. వారికి బెయిల్ నిరాకరించవద్దని స్పష్టం చేసింది. మైనర్‌పై లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది. రాజస్థాన్‌లో ఓ మైనర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన బాలుడు ఏడాదిగా కస్టడీలోనే ఉన్నాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అభరు ఎస్ ఓక్, జస్టిస్ అగస్టిన్ జార్జ మసీ%ఎ%తో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తూ రాజస్థాన్ హైకోర్టు, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం పక్కనపెట్టింది. జువెనైల్‌ను ఎటువంటి జామీను లేకుండానే బెయిల్‌పై వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. ఒకవేళ బెయిల్‌కు నిరాకరించాల్సి వస్తే.. అందుకుగల కారణాలను జువెనైల్ బోర్డు రికార్డు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

# పార్లమెంట్‌లో తుక్కు తుక్కు కొట్టుకున్న ఎంపీలు..



తుర్కియే పార్లమెంట్ లో శుక్రవారం అధికార, ప్రతిపక్ష ఎంపీలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దాదాపు డజన్ల కొద్దీ ఎంపీలు ఒకరినొకరు పిడి గుద్దులు గుద్దుకున్నారు. ఈ ఘర్షణలో అధికార పార్టీకి చెందిన మహిళా ఎంపీ తీవ్రంగా గాయపడినట్లు, అలాగే ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యుడు కూడా గాయపడినట్లు సమాచారం. వివరాల్లోకెళ్తే.. 2013లో టర్కీ ప్రధానిగా ఉన్న ఎర్డోగన్ పాలనను వర్కర్స్ పార్టీ నేత క్యాన్ అటలే అనేక సార్లు సవాలు చేశాడు. దీంతో 2013లో ఎర్డోగన్ పాలనకు వ్యతిరేకంగా అనేక నిరసనలు జరిగాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు కారణం క్యాన్ అటలే కారణమని తెలుపుతూ టర్కీ రాజ్యాంగ కోర్ట్ పోయిన సంవత్సరం అతనికి 18 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. దీంతో క్యాన్ అటలే గత సంవత్సరం నుండి జైలు శిక్షను అనుభవిస్తున్నారు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో క్యాన్ అటలే పార్లమెంటు డిప్యూటీగా ఎన్నికయ్యారు. పార్లమెంటుకు హాజరయ్యేందుకు తనకు అవకాశం ఇవ్వాలని, పదవీకాలం ముగియగానే మళ్లీ జైలుకు వెళ్తానని కోరుతూ క్యాన్ అటలే ఇటీవల కోర్టును ఆశ్రయించాడు. ఈ మేరకు రాజ్యాంగ కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై శుక్రవారం పార్లమెంటులో జరిగిన చర్చ భౌతిక దాడులకు దారి తీసింది. ఈ విషయంపై ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఓజ్‌గుర్ ఓజెల్ మాట్లాడుతూ.. ఎంపీలు కొట్టుకోవడం సిగ్గుచేటు పరిస్థితని, పార్లమెంట్ లో మాటలకు బదులు పిడికిలి ఎగురుతోందని , నేలపై రక్తం పారుతోందని, మహిళా ఎంపీలను కనికరం లేకుండా కొడుతున్నారని విమర్శించారు. అయితే టర్కీ చట్టసభ సభ్యుల మధ్య శారీరక గొడవలు జరగడం ఇదే మొదటిసారేం కాదు ఇంతకముందు కూడా పలు సందర్భాల్లో ఎంపీలు ఒకరినొకరు గుద్దుకున్న ఘటనలు చాలా ఉన్నాయి.

## ఇక నుంచి నన్ను కమల అని పిలవండి..

అగ్రరాజ్యం అమెరికాలో మరో మూడు నెలల్లో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ క్రమంలో అధ్యక్ష అభ్యర్థులిద్దరు తమ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఓటర్లను ఆకట్టుకోవడానికి ఎవరికీ వారు కొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రచారంలో ఓటర్ల ఆకట్టుకునేందుకు డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారీస్ కొత్త ప్లాన్ ఎంచుకున్నారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా తన పేరులోని 'కమల' అనే పదాలను మాత్రమే వాడుతున్నారు. ఇక నుంచి నన్ను ఎవరు కమలా హారీస్ అని పిలవొద్దని కేవలం 'కమల' అనే పిలవాలని పార్టీ శ్రేణులకు సూచిస్తున్నారు. మాజీ అధ్యక్షుడు,డెమోక్రటిక్ పార్టీకి చెందిన బరాక్ ఒబామా, అలాగే పలువురు నేతల సూచనల మేరకు కమలా హారీస్ తన పేరును 'కమల'గా మార్చుకుని ప్రచారంలో దూకుడును పెంచారు. ఈ క్రమంలో డెమోక్రటిక్‌పార్టీ మద్దతుదారులు కూడా ఆమెను కమల.. కమల అని నినాదాలు చేస్తూ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ మేరకు ఇటీవల ఆమెకు కమలా అని నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. హారీస్ నుండి కమల కి మారడం ద్వారా తన ప్రచారంలో ఓటర్లకు దగ్గర కావడానికి కమలా హారీస్ ప్లాన్ చేసుకుంటున్నారు. మరోవైపు..రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కూడా ఆమెను పలుమార్లు కమల అని పిలవడంతో ఆ పేరు ప్రజల్లోకి సులభంగా వెళ్తుందనే కారణంగానే ఇలా ఫిక్స్ చేసినట్టు సమాచారం.

# సింగరేణి సంస్థ విశ్వవ్యాప్తంగా విస్తరించాలి

మొదటి పేజీ తరువాయి భాగం

శని వారం బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో సింగరేణి సంస్థ భవిష్యత్ ప్రణాళిలు, అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి. ఈ పరిస్థితుల్లో లిథియం వంటి అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలని చెప్పారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ–ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్ లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకోసం అవసరమైతే ఒక కన్సెల్టెన్సీని నియమించుకోవాలని సింగరేణి అధికారులకు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ లను ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికారులు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్ లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు. ఒరిస్సాలోని నైనీ బ్లాక్ లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# కుటుంబం నుంచే మార్పు రావాలి

## సైకియాట్రిస్ట్ డా.ఆర్.హరి కుమార్, డా.హిప్నో పద్మా కమలాకర్



రావాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అడ్వైజరీ మెంబర్ సైకియాట్రిస్ట్ డాక్టర్.ఆర్.హరి కుమార్,డా. హిప్నోపద్మా కమలాకర్ అన్నారు . కోల్‌కతాలో డాక్టర్‌పై జరిగిన అత్యాచార దుర్ఘటన సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్ లో శని వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి సంఘటనలు మన సమాజంలోని ఆడవారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నార్థకాలు వెలిబుచ్చుతున్నాయన్నారు. సమాజానికి ప్రస్తుతం ఎదురవుతున్న ఒక కీలక సమస్యను ప్రతిబింబిస్తుందన్నారు. అమ్మాయిలపై జరుగుతున్న అత్యాచారాలు నిజంగా ఆందోళనకరమైన విషయమన్నారు. కుటుంబం లో అబ్బాయిని, అమ్మాయిని ఓకే లా పెంచినప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వుంటాయి న్నారు.

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలులిడా.హిప్నో పద్మా కమలాకర్‌లి మాట్లాడుతూ మహిళలను తక్కువగా చూసే భావన, వారిపై అధికారం చెలాయించాలనే కోరిక, వారి శరీరాలపై పురుషులకు హక్కు ఉందనే తప్పుడు నమ్మకం వల్ల ఈ అత్యాచారాలకు ప్రధాన కారణంగా వుంటుందన్నారు. అశ్లీల చిత్రాలు మహిళలను వస్తువులుగా చూసే భావనను ప్రోత్సహిస్తూ అత్యాచారం చేయడం సహజమే అనే భావనను కలిగిస్తాయి న్నారు. మహిళలు, పురుషులు సమానులు అనే భావనను ప్రోత్సహించాలన్నారు. అందుకే నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలలు కార్యాలయాల్లో లింగ సమానత్వం గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి లిడా.జి.వీరభద్రం మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాల దుర్వినియోగం వ్యక్తుల నియంత్రణను కోల్పోయేలా చేసి అత్యాచారాలకు దారితీస్తుందన్నారు. అత్యాచారాలపై పోలీసులు తగిన చర్యలు తీసుకోకపోవడం, బాధితులను నిందిస్తుండటం వంటివి బాధితులను మరింత బాధపెడుతూ, అత్యాచారాలు పెరగడానికి కారణమవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. లిడా.వి.జే.క్యార్లిన్ మాట్లాడుతూ చాలా మంది అత్యాచారాల గురించి మాట్లాడటానికి భయపడుతున్నారని లేదా ఎవరికి చెప్పాలో తెలియక ఇబ్బంది పడుతున్నారన్నారు. అశ్లీల చిత్రాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం,మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రభుత్వం, సమాజం కలిసి పనిచేయాలని కోరారు. పోలీసులకు సున్నితమైన అంశాలపై శిక్షణ ఇవ్వాలని బాధితులతో మర్యాదగా వ్యవహరించడం, వారి ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించడం వంటివి నేర్పించాలన్నారు. బాధితులకు మద్దతు ఇవ్వడం, వారి గోప్యతను కాపాడటం వంటివి ముఖ్యమన్నారు. అత్యాచారం జరిగితే భయపడకుండా సహాయం కోరాలన్నారు. వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి తెలిపారు. అత్యాచారం చేసిన వారికి కఠిన శిక్షలు విధించే చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. అత్యాచారం ఒక సామాజిక సమస్య, దీనిని పరిష్కరించడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని మనందరం కలిసి పనిచేస్తే మాత్రమే ఈ సమస్యను నిర్మూలించగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.జి.వీరభద్రం, డా.వి.జే.క్యార్లిన్, గాంధీ హాస్పిటల్ డాక్టర్.జ్యోతి రెడ్డి, లయన్స్ శోభా రాణి, జి.కృష్ణవేణి, జ్యోతి రాజా పాల్గొన్నారు.

# తెలంగాణలో ఒకేసారి 2 లక్షల రైతు రుణ మాఫీ చేసినాము.....

**-రైతన్నలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు.**

**-నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



చేసేదే చెప్తాం చెప్పిందే చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి స్వాతంత్ర్య భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేసి చూపించాం అని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం , పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కాశినాథం పంక్షన్ హాల్ నందు కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలకి సంబంధించి రెండు లక్షల రైతు రుణ మాఫీ పై రైతులకి సందేహాలను నివృత్తి చేయుటకు నిర్వహించిన సమావేశం లో శాసన సభ సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు. ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే సంబంధిత ఏ ఈ ఓ లను , మండల వ్యవసాయ అధికార్లను కలిసి మీ ఆధార్ కార్డు నెంబర్లు ఇచ్చి పరిశీలించుకోవాలని మంత్రి తెలిపారు. 2 లక్షల రుణం వరకు రైతుల పక్షాన ప్రభుత్వమే బ్యాంక్ లకు కడుతుందని, 2 లక్షల కి ఎక్కువ రుణం ఉంటే ఎక్కువ ఉన్నది రైతు కట్టిన వెంటనే ప్రభుత్వం 2 లక్షలు బ్యాంక్ లో వేస్తుందని, రుణ మాఫీ కానీ వారు, రెండు లక్షల పైన ఉన్న వారు ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ని చూసుకొని అధికారులను కలవాలని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం అని ఎ రైతు అధైర్య పడవద్దని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ జిల్లాలో 3 విడుతలలో ఎవరికైనా రుణ మాఫీ కాకపోతే క్లస్టర్ లో ఏ ఈ ఓ లు, మండలంలో ఏవో లు అందుబాటులో ఉంటారని వారికి లాగిన్ లు ఇవ్వటం జరిగిందని మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పితే సంబంధిత లోన్ వివరాలు తెలియపరుస్తారని అవసరం అయితే ప్రింట్ కూడా ఇస్తారని తెలిపారు. రుణ మాఫీ వ్యక్తుల వివరాలు తప్పుగా నమోదు అయి ఉంటే వారికి మాఫీ కాలేదని వాటిని సరిచేసుకోవచ్చు అని కలెక్టర్ అన్నారు. కొంత మంది రైతుల వివరాలు నమోదు కాలేదని, ఆధార్ కార్డు నెంబర్లు తప్పు ఉన్న, ఆధార్ కార్డు లో పేరు అలాగే పాస్ బుక్ లో పేర్లు తప్పు ఉంటే వివరాలు సరిగ్గా జతపడలేదని చూపిస్తుందని అలాంటి వారు పేర్లు సరి చేసుకొని వ్యవసాయ అధికారులను కలిస్తే వారి లాగిన్ లో రుణ మాఫీ కి అప్లై చేయవచ్చు అని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు లేని వారు వ్యవసాయ అధికారులను కలిస్తే వారే మీ ఇంటికి వచ్చి మీ కుటుంబానికి సంబందించిన ఆధార్ కార్డు నెంబర్లు తీసుకొని వారి లాగిన్ ద్వారా వారి లోన్ వివరాలను పరిశీలించి ఒక కుటుంబంగా పరిగణించి కుటుంబానికి 2 లక్షల వరకు రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణ మాఫీ చేయటం జరుగుతుందని, తదుపరి రైతులు రుణమాఫీ కి సంబందించిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇస్తు రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకా ఏమైనా రుణ మాఫీ కి సంబంధించి సందేహాలు ఉంటే జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తారని వారి చూచనలతో తదుపరి రుణ మాఫీ చేయటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల వ్యవసాయ అధికారులు,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 19న కనిపించబోతున్న అరుదైన సూపర్ మూన్

ఆగస్టు 19న కనిపించబోతున్నది. సొమవారం ఈ సంపూర్ణ చంద్రగ్రహణం కనిపించనున్నది. అమెరికాలో సంపూర్ణ చంద్రగ్రహనాన్ని అనేక పేర్లతో పిలుస్తారు. ముఖ్యంగా సూపర్ మూన్, బ్లూమూన్, స్టర్జన్ మూన్ అని రకరకాలుగా పిలుస్తుంటారు. 'సూపర్' అనేది చంద్రుడి భ్రమణాన్ని సూచిస్తుంది. ఈ నెలలో చంద్రుడు భూమికి కాస్త దగ్గరగా రాబోతున్నాడు. అప్పుడు కాస్త పెద్దగా, ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. భారీ ఖగోళ విశేషం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న వారందరికీ ఇదో శుభవార్త. ఇంతకు ముందు నివేదించినట్లుగా, ఈ సంవత్సరం మనం వరుసగా నాలుగు సూపర్‌మూన్‌లను చూస్తాము. నాలుగింటిలో మొదటిది ఆగస్టు 19న సోమవారం మధ్యాహ్నం 2:26 కి (సుమారు 12:00 ) కనిపించనున్నది. నాసా ప్రకారం, చంద్రుడు భూమికి 90 శాతం దగ్గరగా ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. సూపర్‌మూన్ అనే పదాన్ని ఖగోళ శాస్త్రవేత్త రిచర్డ్ నోల్లే 1979లో ఉపయోగించారు. ఫుల్ సూపర్‌మూన్‌లు సంవత్సరంలో ప్రకాశవంతమైన , అతిపెద్ద పౌర్ణమిగా ప్రసిద్ధి చెందాయి. ఇది సాధారణ చంద్రుని కంటే 30 శాతం ప్రకాశవంతంగా , 14 శాతం పెద్దదిగా కనిపిస్తుంది. పరిమాణం , ప్రకాశం గణనీయంగా ఎక్కువగా కనిపించినప్పటికీ, దృగ్విషయం సమయంలో వ్యత్యాసాన్ని చెప్పడం చాలా కష్టం.

# బౌరంపేట్ శిఖర స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు...



),దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ వార్డు ఆఫీస్ నందు శిఖర స్కూల్ యాజమాన్యం నిర్వహించిన రక్షాబంధన్ లో భాగంగా పరిశుద్ధ కార్మికులకు రాఖీ కట్టి వారిని సన్మానించిన విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటు కావాలని తెలియజేయడం అంతకు ముందు ప్రతిరోజు ప్రజలు బాధ్యతరాహితంగా ఇళ్ల పక్కన వీదుల్లో చౌరస్తాల పైన ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయడం వలన పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడమే కాకుండా కార్మికుల దూశించడం జరుగుతుంది దీనివలన కార్మికులు ధర్నా చేస్తే ఆ తరువాత జరిగే పరిణామాలు ఎలా ఉంటాయి అని నాటకం చేసి చూపించారు ఈ కార్యక్రమంని ఉద్దేశించి బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాఖీ కట్టేటప్పుడు రక్షాబంధన్ మంత్రం హేన బద్దో బలి రాజా దానవేంద్రో మహా బల దేనత్వమభిబద్నామి రాక్షే మాచల మాచల అని మంత్రం చెప్పి వారితో రక్షా కట్టించడం మంత్ర విశిష్టత తెలియజేయడం జరిగింది.

ప్రతి నిత్యం ఉదయాన్నే ప్రజలు లేవకముందే రోడ్లు శుభ్రం చేసి ఎక్కడైనా డ్రైనేజీ జామైతే శుభ్రం చేసి వారు చేసే సేవలను గుర్తు చేస్తూ వారిని గుర్తించి విద్యార్థులచే సన్మానించడం ప్రజలకు మేలుకొలుపు చేయడం స్కూల్ యాజమాన్యాన్ని అభినందనలు తెలియజేస్తూ మంచి కార్యక్రమం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, మురళియాదవ్, మహేందర్ రెడ్డి, స్కూల్ టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**జిన్నారం, గుమ్మడిదలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారం గ్రామ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన ఒక కోటి 17 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో భాగస్వాములు కావలసిన ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో..**

మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామ పరిధిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో..

వివిధ గ్రామాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 90 లక్షల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగరావు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ గౌడ్, నాగేందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**రుద్రారం పిఏసిఎస్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**



రైతు ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం రుద్రారం గ్రామంలో 60 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటిసారిగా రైతులందరికీ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. త్వరలోనే రైతు భరోసా నిధులు సైతం విడుదల కాబోతున్నాయని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన గోదాములను నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీకి సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ప్రసాద్ రెడ్డి, రాజు, నరసింహారెడ్డి, వెంకన్న, యాదయ్య, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమినీ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

**అనంతగిరి తహశీల్దార్ కి వినతిపత్రం అందించిన గ్రామ మాజీ సర్పంచ్...**

మండలం ఖానాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు శనివారం ఎమ్మార్వో హిమబిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...ఖానాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 778 లో సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతితో వనంకు కేటాయించిందన్నారు. ఈ ప్రకృతి వనంలో సుమారు 2000 మొక్కలు నాటారని వారు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు కన్నేసి కబ్జా చేసి పొలం దున్ని నాటు వేసారని, వినతి పత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు. తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.. స్పందించిన ఎమ్మార్వో హిమబిందు సర్వేనెంబర్ 778 వద్దకు సంబంధిత అధికారులతో కలిసి విచారణకు వెళ్లి పరిశీలించారు. తక్షణమే 6 ఎకరాలకు ఫెన్సింగ్ వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొంతమేర నాటు వేసిన పొలాన్ని పరిశీలించి, ఈ భూమి ప్రభుత్వ పరిధిలో ఉందని తక్షణమే వేసిన నారును తీసివేయాలని సంబంధిత రైతులకు సూచించారు. ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పక్క రైతులకు నష్టం కలగకుండా చూస్తాం...**

ఈ క్రీడా ప్రాంగణం మెగా ప్రకృతి వనం వల్ల పక్కన ఉన్న పట్టా భూముల ఉన్నవారు కొంతమంది భూమిని కోల్పోతున్నామని గత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని, ఆ సమయంలో ఆ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేయించి పట్టాదారుల భూమి ఏమీ పోవడం లేదని తేల్చి చెప్పిందన్నారు. అయినప్పటికీ అప్పటి గ్రామానికి చెందిన పెద్దలు తప్పనిసరిగా కొంత భూమిని వేరేచోట ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు ఆ హామీ ప్రకారం, ప్రస్తుత ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.